కూటమి ప్రభుత్వం గోవాడ షుగర్ ఫ్యాక్టరీని ఆదుకోవాలి

రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-కె కోటపాడు : దశాబ్దాల చరిత్ర కలిగి సహకార రంగంలో కొనసాగుతున్న గోవాడ చక్కెర కర్మాగారాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంఘ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫ్యాక్టరీ స్థితిగతులపై వినతి పత్రం అందించారు. అనంతరం కే కోటపాడు లో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు. ఫ్యాక్టరీ పై ఆధారపడిన వేలాది మంది సభ్య రైతులు , కార్మికుల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్త కొత్త ఫ్యాక్టరీలు తీసుకు వస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులకు కార్మికులకు ఉపయోగపడుతున్న గోవాడ చక్కెర కర్మాగారాన్ని ఆదుకోవలసిన అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. చెరకు రైతులకు 30 కోట్ల రూపాయలు , కార్మికులకు 10 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్న విషయాన్ని ఎమ్మెల్యేలకు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్నారు. ఒకప్పుడు ఫ్యాక్టరీ సామర్థ్యం ఐదు లక్షల టన్నుల చెరకు క్రషింగ్ తో 10 శాతం రికవరీ సాధించి సహకార రంగంలో అగ్ర స్థానంలో నిలిచిన ఈ ఫ్యాక్టరీ గడచిన రెండేళ్ల నుండి చిక్కుల్లో పడిందన్నారు. సెప్టెంబర్ నెల ముగుస్తున్న ఇప్పటివరకు యాజమాన్యం ఎటువంటి అగ్రిమెంటు తీసుకోకపోవడం యంత్రాలకు ఓవరాయలింగ్ పనులు చేపట్టకపోవడంతో రైతులు కార్మికులు పూర్తి నిరాశతో ఉన్నారని అన్నారు. ఫ్యాక్టరీ దీన పరిస్థితిలపై రైతులకు ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందోనని మహాజన సభను కూడా మంగళం పాడేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన కూటమి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చెరకు ఫ్యాక్టరీని బ్రతికించాలని రైతులు తరపున కాసు బాబు కోరారు. విలేకరుల సమావేశంలో రైతు సంఘ ప్రతినిధులు కోరిబిల్లి శంకర్రావు , గొర్లె దేముడు బాబు, నరాల శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ రాకతో మరింత అభివృద్ధి

రాష్ట్ర హోం మంత్రి అనిత

విశాలాంధ్ర-నక్కపల్లి: పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో ఓ నూతన అధ్యాయాన్ని స్టీల్ ప్లాంట్ రాకతో ప్రారంభించబోతుందని ఎన్డీయే కూటమి నేతలు తెలిపారు. నక్కపల్లిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎన్డియే కూటమి నాయకుల సమావేశం జరిగింది. హోం మంత్రి వంగలపూడి అనిత కృషి ఫలితంగా ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందని, ఆమె పేరు పాయకరావుపేట చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని నాయకులు ప్రశంసించారు. స్టీల్‌ప్లాంట్ రాకతో ఈ ప్రాంతానికి మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు పెరుగుతాయని, అనిత గారి నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది అని వెల్లడించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మంత్రిగా చేసిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం మన్నారు. రాష్ట్రానికే తలమానికంగా నిలిచే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందన్నారు. ఎన్నో ఎంఎస్ఎంఈ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని, నక్కపల్లి జంషెడ్‌పూర్ లాగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా చెప్పారని మంత్రి అనిత తెలిపారు.

నేడు శ్రీ సత్యమాంబ పండుగ మహోత్సవం

విశాలాంధ్ర-కశింకోట: కశింకోట సత్తమ్మ కాలనీలో వెలిసి ఉన్న శ్రీ సత్యమాంబ పండగను నేడు గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ, అమ్మవారికి ఉదయం నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేస్తారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. అలాగే రాత్రికి పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

వైసీపీ నుంచి జనసేనలోకి వలసలు

విశాలాంధ్ర-అచ్యుతాపురం : సెజ్ కాలనీ ఎంపీటీసీ-1 అడిగర్ల శ్రీనివాసరావు, చోడపల్లి ఎంపీటీసీ లాలం శ్రీను, సెజ్ కాలనీ వైసీపీ నాయకులు గోవాడ కిరణ్ కుమార్ బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో మంగళగిరిలో ఎమ్మెల్యే స్వగృహంలో జనసేన పార్టీలో చేరారు . వారికి ఎమ్మెల్యే కండువాళ్లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ , జనసేన పార్టీ నాయకులు , మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు , డియస్ ఎన్ రాజు , పిన్నమరాజు వాసు , కసిరెడ్డి నర్సింగరావు , ద్వారపురెడ్డి బాబ్జి , నగిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ లో సర్పంచ్ శ్రీను

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతపాక గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతథి పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొలజానా శ్రీను మాట్లాడుతూ స్వస్థనారీ సశక్త్ పరివార్ వైద్య శిబిరాల్లో 18 ఏళు పైబడిన మహిళలందరికీ పోషకాహార సలహాలు, గుండె జబ్బులు, మధుమేహం, నోటి, గర్భాశయ క్యాన్సర్స్ వంటి వాటికి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తదుపరి వైద్య సేవలు అందిస్తారని దీని గ్రామంలోని ప్రజలంతా సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి, పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరరావు తో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

బాటజంగాలపాలెంలో పోషన్ పక్వాడపై అవగాహన

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని బాటా జంగాలపాలెం పంచాయితీ ఆరోగ్యం కేంద్రం వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు స్వస్థ నారీ ససక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పడాల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి కార్యకర్తలు ఆధ్వర్యంలో పోషకాహార మాసహెూత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం పీహెచ్సీ డాక్టర్ సిహెచ్ ఆశ, అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు భరణికాన బాబురావు, మాజీ సర్పంచ్ కాపుశెట్టి నరసింహు, వైస్ సర్పంచ్ షేక్ మదీనా, పాలు సొసైటీ అధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు, బిజెపి నాయకులు వనం సత్యనారాయణ, కే.వర్మ రాజు, వార్డ్ మెంబర్లు గొర్లి నూకరాజు, హెల్త్ స్టాఫ్ శాంతి, భవాని, అంగనవాడి టీచర్ కాపు శెట్టి రమణమ్మ, రెడ్డి రామలక్ష్మి, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్ లు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలతో మత్స్య సంపద నాశనం

జాతీయ మత్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు అప్పలరాజు

విశాలాంధ్ర-పాయకరావుపేట : సముద్ర తీరం వెంట ఏర్పాటు చేసిన డెక్కన్, హెటెరో, దివిస్, అరబిందో పరిశ్రమల వల్ల సముద్రంలో మత్స్య సంపద నాశనం అవటమే కాకుండా, మత్స్యకార గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని జాతీయ మత్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు తెలిపారు. కాకినాడ జిల్లా, కొత్తపల్లి మండలం, ఉప్పాద గ్రామంలో దివిస్, అరబిందో పరిశ్రమలకు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అప్పలరాజు మాట్లాడుత సముద్ర తీరం వెంట ఏర్పాటు చేసిన పరిశ్రమల వ్యర్థాలను పైపులైను ద్వారా సముద్రంలోకి వదిలేసి మత్స్య సంపదను నాశనం చేస్తున్నారని అన్నారు. మత్స్యకారులకు, ప్రజలకు హాని కలిగించే పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వ్యతిరేకించాల్సిన ప్రభుత్వాలు, వాటిని ఏర్పాటు చేసేందుకు సహరించి మత్స్యకారులను మాత్రం గ్రామాలను ఖాళీ చేస్తున్నారని విమర్శించారు. వాతావరణం, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని తెలిపారు. ఉపాధి లేక మత్స్యకారులు వలసలు వెళ్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవనానికి నాశనం చేసే పరిశ్రమలను మూసివేయాలని మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు.

స్వస్థ్ నారీ ససక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న గండి రవికుమార్

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని మొగలిపురం పంచాయతీ గ్రామ ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు కోసం కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ్ నారీ ససక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం, అలాగే 8 వ రాష్ట్రయ పోషణ మాసోత్సవాలు - 2025 లో భాగంగా సుపోషిత్ భారత్ - సక్షం భారత్ కార్యక్రమం లో భాగంగా బాలింతలకు, పిల్లల తల్లిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు గండి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరవరపు వాసు , యర్ల నాయుడు , బత్తిన వెంకట్ , పైల రామునాయుడు , గుల్లేపల్లి పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ జ్ఞాన ప్రసన్న , సూపర్వైజర్ నరసింగరావు , ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇందిరా , ఏఎన్ఎం రమణకుమారి , ఎం.ఎల్ పిహెచ్ సుజాత ,అంగన్వాడీ కార్యకర్తలు యర్ల లక్ష్మీ , పుచ్చ పైడితల్లమ్మ ,దొడ్డి భారతి , మహాలక్ష్మి , ఆశాలు , తల్లులు , పిల్లలు , బాలింతలు , మహిళలు , గండి రవికుమార్ యువసైన్యం పాల్గొన్నారు.

ఖబ్జాలకు కాదేది అనర్హం ...!

ఇరిగేషన్ కాలువలను కప్పేస్తున్న బడాబాబులు

చిన్నపాటి వర్షానికి మునిగిపోతున్న పంట పొలాలు, రోడ్లు...

విశాలాంధ్ర-చోడవరం: కబ్జాలకు కాదేది అనర్హం అంటూ బడాబాబులు చెరువులు ఇరిగేషన్ కాలువలను ఇష్టానుసారం చంపేస్తుండటంతో చిన్నపాటి వర్షానికే పొలాలు ఊళ్లో మునిగిపోతున్నాయని ప్రజా సంఘాలు రైతాంగం ఆరోపిస్తున్నారు. మండలంలో నరసయ్యపేట గ్రామంలో ఇరిగేషన్ పంట కాలవను కప్పి వేయడంతో, వర్షం పడితే పంట పొలాలన్నీ మునిగిపోతున్నాయిని రైతాంగం ఆవేదన చెందుతున్నారు. రియల్ ఎస్టేట్ పేరిట కొందరు రాజకీయ నేతలు రెవెన్యూ అధికారుల అండదండలతో చెరువులు కాలువులను సైతం యదేచ్ఛగా కబ్జాలు చేసి, అక్రమ లేఅవుట్లతో ఇరిగేషన్ కాలువలును కప్పి వేస్తున్నారు. బి.ఎన్. రోడ్ లో బడాబాబులు ఇగేషన్ కాలువలను ఇష్టానుసారం కప్పేస్తూ వ్యాపారాలు మొదలెట్టడంతో, లక్ష్మీపురం పెద్ద చెరువు దిగువున గల నర్సయ్య పేట, గాంధీ గ్రామం, లక్ష్మీపురం పంట పొలాలు మునిగిపోతున్నాయిని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సుమారు 1600 వందల ఎకరాల ఆయకట్టు గల లక్ష్మీపురం పెద్ద చెరువు నిండితే, దిగువున గల ఆయకట్టు కాలువలు కబ్జాలకు గురవడంతో గ్రామాలు ఊర్లు వరద ప్రవాహాల్లో కొట్టుకుపోతున్నాయి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పంట కాలువలను చెరువులను కప్పేస్తున్న కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మహిళ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ జీవీఎస్.గోపాలరావు ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఇందులో భాగంగా సర్పంచులు చేయవలసిన విధులు, బాధ్యతలతో పాటు పంచాయతీ కార్యదర్శులు చేయవలసిన పనుల గురించి వివరించారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలను అమలు చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గోపాలరావు అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ పీఎల్.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

సచివాలయంలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-సీలేరు : జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈదసరా సెలవుల్లో నిరంతరం ఆధార్ క్యాంప్ నిర్వహించబడుతుందని పంచాయతీ కార్యదర్శి సిహెచ్.రాజ్యలక్ష్మి తెలిపారు. స్కూల్ కి వెళుతున్న పిల్లల బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్డేట్ చేయించుకోవాలని, అలాగే ఆధార్ సవరణలు (పేరు, జనన తేదీ, జెండర్, చిరునామా మొదలైనవి) మార్పులు చేసుకోవచ్చన్నారు. మొబైల్ నెంబర్ లింక్, అప్డేట్ కూడా చేసుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు - స్థానికీకరణ పై శిక్షణ

విశాలాంధ్ర-చోడవరం : ప్రభుత్వ ఆదేశాలతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు - స్థానికీకరణ పై మండల పరిషత్ అధ్యక్షులు, గ్రామ సర్పంచులకు చోడవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. చీడికాడ, చోడవరం మండలంలో గల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులకు, సర్పంచ్ లకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. గ్రామస్థాయి నుండి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై తీసుకోవలసిన చర్యలు ప్రణాళికలపై మాస్టర్ ట్రైనీలు ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమం నకు చోడవరం ఎంపీడీవో ఆంజనేయులు, చీడికాడ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, రెండు మండలముల సర్పంచ్ లు మరియు పంచాయితీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీడీవో లు, మాస్టర్ ట్రైనీలు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం కాలువ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలో జరుగుతున్న పోలవరం కాలువ పనులను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు డీఎస్సీ 2025 ఎంపికైన ఉపాధ్యాయులు విజయవాడ వెళుతున్న సందర్భంగా పాయకరావుపేటలో ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేశ్వరరావు, పోలవరం అధికారులు పాల్గొన్నారు.

జనసేన మంత్రులను కలిసిన అప్పన దొరబాబు

నర్సీపట్నం పర్యటనకు ఆహ్వానం

విశాలాంధ్ర-నర్సీపట్నం/గొలుగొండ : పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లను అసెంబ్లీలో జనసేన శాసనసభ పక్ష కార్యాలయంలో నర్సీపట్నం జనసేన సీనియర్ నాయకులు అప్పన ఎన్ ఎస్ ఏ జి దొరబాబు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దొరబాబు నర్సీపట్నం నియోజకవర్గంలో చేసిన పార్టీ కార్యక్రమల గురించి వివరించారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గం పర్యటించమని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై కొద్దిసేపు చర్చించారు . స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం కేటాయించిన అభ్యర్థుల గెలుపునకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బైన మురళి, పోతుల గణేష్, లంక సత్య నారాయణ, గొంప కృష్ణ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

శతకంపట్టు కనకదుర్గమ్మను దర్శించుకున్న జోనల్ కమిషనర్ దంపతులు

విశాలాంధ్ర-అనకాపల్లి: గ వ ం ఎా లా ం సతకంపట్టు న వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ , శాశ్వత చైర్మన్ కాంద్రేగుల నాయుడు ఆహ్వానం మేరకు అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి దంపతులు బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రతిరోజు జరిగే అన్న సమారాధన కార్యక్రమం జోనల్ కమిషనర్ చేతులమీదుగా ప్రారంభించారు. వీరిని శ్రీ మరిడిమాంబ అమ్మవారి కమిటీ అధ్యక్షులు.. కె. ఎం. నాయుడు సత్కరించారు..ఈ కార్యక్రమంలో గండేపల్లి మురళి. దాడి కిరణ్. పెంటకోట లక్ష్మీనారాయణ , సభ్యులు పాల్గొన్నారు.

శ్రీదుర్గాపోలి పిల్లమ్మకు బంగారు శతమానాలు విరాళం

విశాలాంధ్ర-వి.మాడు గుల: శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా మాడుగుల నవరవీధిలో వెలసియున్న శ్రీదుర్గా పోలి పిల్లమ్మ అమ్మవారికి బుధవారం కొరసాల అప్పన్నదొర, రాజేశ్వరి కుటుంబ సభ్యులఅమ్మవారికి బంగారు శతమానాలను అందజేశారు. అదే విధంగా పట్టు చీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శతమానాలు బహుకరించిన భక్తులకు ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు.

విద్యార్థులు సమాజ సేవకు అంకితభావంతో ముందుకు రావాలి

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ డే నిర్వహణ

విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. = ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోక్ అదాలత్ బెంచ్ మెంబర్, విప్లవ్ భారత్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, మోటివేషనల్ స్పీకర్గా పేరుగాంచిన "వైజాగ్ బ్లడ్ మాన్" వి. వినోద్ బాలూ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. తన ప్రసంగంలో ఆయన, ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సమాజ సేవకు అంకితభావంతో ముందుకు రావాలని, విద్యార్థి దశలో నేను కూడా ఒకప్పుడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నని, చిన్నచిన్న సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని పిలుపునిచ్చారు. విద్యార్థులు సమాజ సేవా భావనను అలవర్చుకుని భవిష్యత్తులో ఆదర్శ పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.స్వాతి మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత, నాయకత్వ గుణాలు, సేవాతత్వం పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు "Not Me But You అనే ఎన్ఎస్. ఎస్ సూత్రాన్ని తమ జీవితంలో పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, పోస్టర్ ప్రజెంటేషన్ , వ్యాకరణ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త అయిన వినోద్ బాలు ని కళాశాల తరపున సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్.వి. మురళీధర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె. వాసు , యెన్. హేమశ్రీ , అధ్యాపక బృందం మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి : సీపీఐ

విశాలాంధ్ర-అనకాపల్లి : పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షి (పిపిపి) పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలల్ని కార్పొరేట్లకు అప్పచెప్పే ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద బుధవారం ప్రభుత్వ జీవో దానం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాల్సిన పాలకులు ఇస్తున్న అందరికీ విద్య ,వైద్యం ఉచిత విద్య అనే హామీలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఆధీనంలో ఉండాల్సిన ఆయా రంగాలను ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ దోపిడీ వర్గాలకు అప్పజెప్పేస్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అందరికీ వైద్య విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ ను గత ప్రభుత్వం కోరిక మేరకు 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగ సంస్థలో నడపడానికి అవకాశం కల్పిస్తూ నిధులు అవకాశం కల్పిస్తూ ఆనాడు ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించడానికి ఆర్థిక పరిస్థితులు సరిపోవడం లేదని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. అదేమిటంటే మొదటి విడతలో ఐదు కళాశాలలు ప్రారంభిస్తాం రెండవ విడత 5 కళాశాలలు అదేవిధంగా మూడో విడతలు ఏడు కళాశాలల్ని ప్రారంభిస్తామని ఆనాటి వైకాపా ప్రభుత్వం తెలిపింది అని గుర్తు చేశారు.విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా మొదటి విడతలో ఐదు మెడికల్ కళాశాలల నిర్మాణం సకాలంలో పూర్తి చేసి మచిలీపట్నం , ఏలూరు, విజయనగరం, రాజమహేంద్రవరం , నంద్యాలలో ప్రారంభించడం జరిగింది. రెండో విడతలో ఉన్న పులివెందుల మెడికల్ కళాశాలకు ఎన్ ఎంసి 50 ఎంబిబిఎస్ ఎంఎంసీ కేటాయిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఎం స కి లేఖ రాసిన కారణం వల్లనే 150 సీట్లు వరకు విద్యార్థులు అవకాశం కోల్పోయారు. మెడికల్ కళాశాలలో జీవో నెంబర్ 107, 108 అమలుపరస్తు ఏ,బీ,సీ కేటగిరీలుగా విభజించి ఏ క్యాటగిరి కన్వీనర్ కోటా కింద, బి కేటగిరిలో ఏడాదికి 12 లక్షలు , సీ క్యాటగిరిలో ఏడాదికి 20 లక్షలుగా నిర్ణయించారు. జీవో సారాంశం ప్రకారం కళాశాలల నిర్మాణం చేపట్టాలంటే ప్రభుత్వం చేతిలో నిధులు లేవని సెల్ఫ్ ఫైనాన్స్ కోటా అనే పేరుతో విద్యార్థుల స్వయంగా తమ కళాశాలలను తమ తీసుకుని వచ్చిన రుసుముతోనే ఆయా కళాశాలల అభివృద్ధికి తోడ్పడతారనే సారాంశంతో జీవో నెంబర్ 107,108 అమలు పరిచారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్నటువంటి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటి విద్యాశాఖ మంత్రి యువగళం పాదయాత్ర చేసినప్పుడు వేలాది మంది విద్యార్థి యువతను సమీకరించి "ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి వైకాపా ప్రభుత్వం వైద్య విద్యను అంగట్లో సరుకులాగా అమ్మేస్తున్నారు, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే ఈ జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తాను, వైద్య విద్యను ప్రతిఒక్క విద్యార్థికి అందేవిధంగా చొరవ చేపడతానని" హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేవలం సెల్ఫ్ ఫైనాన్స్ కోట పేరుతో 50 పర్సెంట్ సీట్లను కార్పొరేట్ విధానంగా నడిపారు కానీ ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏకంగా పి 3 పద్ధతిలో పబ్లిక్ ,ప్రైవేట్ , పార్ట్నర్షిప్ భాగస్వామ్యం అనే విధానంతో ఏకంగా కళాశాలలన్నీ కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారు. ఇటువంటి సామాజిక, ఆర్థిక దోపిడీ విధానాన్ని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి ఆ వైపుగా తీర్మానం చేసి ఆమోదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు. ఇలాంటి పరిణామాల వల్ల వైద్యం అంగట్లో సరుకులా మారుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రభుత్వ పరంగానే కొనసాగించాలని లేనిపక్షంలో సిపిఐగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సహకారం చుడదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సభ్యులు దేవుడు బాబు, బి.బాబ్జి , సత్తిబాబు జిల్లా నాయకులు శంకర్రావు, సత్యనారాయణ , పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మానవత్వం చాటిన హోం మంత్రి అనిత

విశాలాంధ్ర- నక్కపల్లి : హోం మంత్రి వంగలపూడి అనిత మానవత్వానికి మరో సారి నిదర్శ నంగా నిలిచారు. పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు సుంకర ఆనంద్ కు ఆమె ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను అందజేశారు. చిన్నతనం నుండి శారీరక అంగ వైకల్యంతో బాధపడుతున్న ఆనంద్, కూరగాయలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి అనిత ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనంద్ పరిస్థితిని చూసిన మంత్రి చలించిపోయారు. అందుకే తన సొంత నిధులతో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ కొనుగోలు చేసి అందజేయడమే కాకుండా, కొంత నగదు సహాయం కూడా చేశారు. నక్కపల్లి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ట్రై సైకిల్‌ను ఆనంద్ కు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆనంద్ హోం మంత్రి అనిత కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.